శక్తి స్వరూపిణీ.. ముక్తిప్రదాయినీ!



పీలేరు : ప్రత్యేక అలంకరణలో కటాక్షించిన అంకాలమ్మ



రామసముద్రం: విశేష అలంకారంలో చౌడేశ్వరీదేవి



గుర్రంకొండ: మహాదేవి అలంకారంలో రెడ్డెమ్మతల్లి



కలికిరి: మహాచండీదేవిగా దర్శనమిస్తున్న ఎల్లమ్మతల్లి



దుర్గాదేవి అలంకారంలో కన్యకాపరమేశ్వరి



మదనపల్లె సిటీ: అమ్మవారిశాలలో మహిళలు



మదనపల్లె సిటీ: అన్నపూర్ణదేవిగా లలితా త్రిపురసుందరీదేవి



మదనపల్లె సిటీ: భువనేశ్వరి అలంకారంలో శ్రీవాసవీకన్యాకా పరమేశ్వరి



బి.కొత్తకోట: రాజరాజేశ్వరిగా దర్శనమిచ్చిన కాళికాదేవి

శరన్నవరాత్రి ఉత్సవాలు ఊరువాడా అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఆలయాలు విద్యుత్ దీపకాంతులతో ధగధగలాడుతున్నాయి. ఆదివారం కావడంతో అమ్మవారిశాలలు భక్తులతో కిటకిటలాడాయి. అమ్మవారిని దర్శించుకుని కోరిన కోర్కెలు తీర్చుతల్లి అంటూ భక్తులు వేడుకున్నారు. జగజ్జనని, లోకమాత దుర్గాదేవి విగ్రహాలకు ప్రత్యేక అలంకరణలు, అభిషేకాలు, ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చండీహోమాలు, మహిళలు సామూహిక కుంకుమార్చనలు చేసి అమ్మవారికి ఆరాధించారు. ఉత్సవాల్లో చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శన అందరినీ అలరించింది.

– మదనపల్లె సిటీ, గుర్రంకొండ, పీలేరు, పీలేరురూరల్, రామసముద్రం, కలికిరి, బి.కొత్తకోట



పీలేరురూరల్ : నడివీధి గంగమ్మకు పూజలు చేస్తున్న భక్తులు



కలకడ: పూజలందుకుంటున్న బోయకొండగంగమ్మ

క్లుప్తంగా

రేబిస్ వ్యాధి నివారణకు టీకాలు



కుక్కలకు టీకాలు వేస్తున్న పశువైద్య సిబ్బంది

తంబళ్లపల్లె : పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి సోకకుండా ముందస్తు చర్యల్లో భాగంగా రేబిస్ వ్యాధి నివారణ టీకాలు వేయించాలని పశుసంవర్ధకశాఖ ఏడీ డాక్టర్ సుమిత్ర, మండల పశువైద్యులు డాక్టర్ విక్రమ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం రేబిస్ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా తంబళ్లపల్లె పశువైద్యశాలలో ఆదివారం పెంపుడు కుక్కలకు టీకాలు వేశారు. అనంతరం రేబిస్ వైరస్ సోకితే కలిగే లక్షణాలు, ముందస్తు జాగ్రత్తలపై వివరించారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

యువతకు స్ఫూర్తి భగత్‌సింగ్



భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

మదనపల్లె సిటీ : భగత్‌సింగ్ సాహసం నేటి తరం యువతకు స్ఫూర్తి అని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి మాధవ్ అన్నారు. స్వాతంత్య్ర సమరయోధుడు భగత్‌సింగ్ 118వ జయంతి వేడుకలు ఆదివారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్టీయూ కార్యాలయంలో జరిగింది. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాధవ్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్య్ర సంగ్రామంలో భగత్‌సింగ్ పోరాట పటిమను మరవలేమన్నారు. దేశంలో పెరిగిపోతున్న అవినీతి, నిరుద్యోగం, మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేష్, సీపీఐ జిల్లా కార్యదర్శి కృష్ణప్ప, మనోహర్, సలీమ్‌బాషా పాల్గొన్నారు.

వధూవరులకు ఆశీర్వాదం



నూతన వధూవరులు, కుటుంబసభ్యులతో నిసార్ అహ్మద్

నిమ్మనపల్లె : నూతన వధూవరులు ఆనంద్, అనితలను ఆదివారం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త నిసార్‌అహ్మద్ ఆశీర్వదించారు. నాయకులతో కలిసి నిమ్మనపల్లె పంచాయతీ పెద్దరాజులపల్లెలోని మండల ఆర్టీఐ విభాగం అధ్యక్షులు కొర్లకుంట దామోదర్ ఇంటికి వెళ్లారు. వధూవరులను ఆశీర్వదించి కుటుంబసభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కొమ్మేపల్లె శ్రీనివాసులురెడ్డి, పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి, సీనియర్ నాయకులు రమణారెడ్డి, యోగానందరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రెడ్డిభాస్కర్, రెడ్డి శివకృష్ణ, ఖాదర్‌బాషా పాల్గొన్నారు.

సంతాపం



శ్రీరామిరెడ్డి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే చింతల

కలికిరి : మండలంలోని మేడికుర్తి గ్రామ మాజీ సర్పంచ్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యూత్ కార్యదర్శి రాహుల్ చక్రవర్తిరెడ్డి తండ్రి పహిల్వాన్ శ్రీరామిరెడ్డి ఇటీవల మృతి చెందారు. ఆదివారం కొమ్మేపల్లిలో ఆయన దశదిన కర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి హాజరై శ్రీరామిరెడ్డి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. జెడ్పీటీసీ మాజీ సభ్యులు చింతల శివానందరెడ్డి, హరీష్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ చింతల రమేష్‌కుమార్ రెడ్డి, చింతల ఆనందరెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, దండు జగన్మోహన్‌రెడ్డి, మహేంద్రరెడ్డి, వేణురెడ్డి, శివాజీ, ధనుంజయ, చక్రధర్, పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, గాయం భాస్కర్ రెడ్డి, విజయ కుమారి పాల్గొన్నారు.

పెద్దేరు ప్రాజెక్టు వద్ద పర్యాటకుల సందడి



స్నానం చేస్తున్న మహిళలు

తంబళ్లపల్లె : మండలంలోని పెద్దేరు ప్రాజెక్టు ఇటీవల కురిసిన వర్షాలకు నిండి మొరవపోతుంది. దీంతో ఆదివారం పర్యాటకుల సందడి నెలకొంది. పిల్లలు, పెద్దలు, యువకులు, యువతులు పెద్దేరు ప్రాజెక్టును సందర్శించి మొరవ నీటిలో కేరింతలు కొడుతూ ఆనందాన్ని పంచుకున్నారు. ఇరిగేషన్‌శాఖ అధికారులు పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పర్యాటకులు కోరుతున్నారు.

ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి

ఎంపీపీ కంభం సతీష్‌కుమార్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎంపీపీ సతీష్‌కుమార్‌రెడ్డి

పీలేరు రూరల్ : ప్రజా సమస్యలపై అధికారులు దృష్టి సారించాలని ఎంపీపీ కంభం సతీష్‌కుమార్ రెడ్డి సూచించారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక ఆహ్వానితులు ఉదయ్ కుమార్ మాట్లాడుతూ పట్టణ పరిధిలోని కడప రోడ్డులో కొందరు యువకులు గంజాయి సేవించి ద్విచక్రవాహనాలపై ఫీట్లు చేస్తూ ఇతర వాహనదారులను, పాదచారులను భయాందోళనకు గురిచేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఎంపీటీసీ సభ్యులు సుభాషిణి మాట్లాడుతూ రేగళ్ల పంచాయతీ బోడిదొడ్డిపల్లిలో బోరు తవ్వించి రెండేళ్లు గడుస్తున్నా మోటారు అమర్చలేదని అధికారులకు దృష్టికి తెచ్చారు. కాకులారంపల్లి సర్పంచ్ హరిణి మాట్లాడుతూ ఇందిరమ్మకాలనీ వాసులు తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని, పైప్‌లైన్ ఏర్పాటులో అధికారులు అలసత్వం వహిస్తున్నారని, వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. నూనేవాండ్లపల్లిలోనూ తాగునీటి సౌకర్యం కల్పించేందుకు బోరు తవ్వి మూడేళ్లు అవుతున్నారు మోటారు ఏర్పాటు చేయకపోవడంతో బోరు నిరుపయోగంగా మారిందని ఎంపీటీసీ సభ్యుడు దామోదర్ అధికారులకు తెలిపారు.

ప్రొటోకాల్ పాటించాలి

ఎర్రకుంటపల్లి ఎంపీటీసీ సభ్యుడు అమరనాథరెడ్డి మాట్లాడుతూ ముడుపేములపల్లిలో 11 కేవీ విద్యుత్ వైర్లు ప్రమాదకర ఎత్తులో ఉన్నాయని, విద్యుత్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. గూడరేవుపల్లి సర్పంచ్ జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభించిన అధికారులు ప్రొటోకాల్ పాటించలేదని, చర్యలు తీసుకోవాలని కోరారు. వేపులబైలు ఎంపీటీసీ సభ్యుడు మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ వేపులబైలులో పాడి రైతులకు గడ్డి బిల్లులు మంజూరులో ఉపాధి సిబ్బంది అలసత్వం వహిస్తున్నారని తెలిపారు. వైస్ ఎంపీపీ ఎన్వీ చలపతి మాట్లాడుతూ ఏపీఐఐసీ లేఔట్–3లో ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి బిల్లుల చెల్లింపులో హౌసింగ్ అధికారుల జాప్యంతో నిర్మాణాలు నిలిచిపోయాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ రాజేశ్వరి, కో–ఆప్షన్ సభ్యుడు సయ్యద్ బాషా, ఎంఈఓ లోకేశ్వరరెడ్డి, ఐసీడీసీ సూపర్‌వైజర్ స్వరూపా, ఏఓ రమాదేవి, హౌసింగ్ డీఈ రమణయ్య, డాక్టర్ రాధామాధవి, అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మల్లయ్యకొండకు ప్రత్యేక బస్సులు

మదనపల్లె సిటీ : తంబళ్లపల్లె సమీపంలోని మల్లయ్యకొండకు సోమవారం ప్రత్యేక బస్సు సర్వీసులు నడపనున్నట్లు ఆర్టీసీ–1 డిపో మేనేజర్ మూరే వెంకటరమణారెడ్డి తెలిపారు. ఈ సర్వీసులో స్త్రీశక్తి పథకం కింద మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చునన్నారు ఉదయం 5.30 గంటలకు, 6.30 గంటలకు మదనపల్లె డిపో నుంచి బయలుదేరి మల్లయ్యకొండకు చేరుతాయన్నారు. తంబళ్లపల్లె రాగిమాను సర్కిల్ నుంచి మల్లయ్యకొండకు సాయంత్రం వరకు షటిల్ సర్వీసు నడుస్తుందని పేర్కొన్నారు. భక్తులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని కోరారు.

బాలకృష్ణా.. నోరు అదుపులో పెట్టుకో

మదనపల్లె : ఎమ్మెల్యే బాలకృష్ణ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని మదనపల్లె మున్సిపల్ కౌన్సిలర్ ఈశ్వర్‌నాయక్, వైఎస్సార్‌సీపీ మదనపల్లె రూరల్ మండల ప్రధాన కార్యదర్శి మహేష్‌బాబు, నాయకులు చరణ్ హెచ్చరించారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ మహిళల పట్ల అవహేళనగా మాట్లాడే బాలకృష్ణ మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై అనుచితంగా మాట్లాడటం తగదన్నారు. రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించిన జగన్ పట్ల బాలకృష్ణ అనుచిత వైఖరిని వీడకుంటే ప్రజలే బుద్ధిచెబుతారని అన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

మదనపల్లె సిటీ : సీనియర్ సిటిజెన్స్ సమస్యలు పరిష్కరించాలని ఏపీ సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు మునిగోపాలకృష్ణ జాతీయ అధ్యక్షుడు ఉన్ని కృష్ణన్‌కు వినతిపత్రం అందజేశారు. ఆదివారం ముంబైలో జరిగిన జాతీయస్థాయి సీనియర్ సిటిజెన్స్ సమావేశానికి హాజరయ్యారు. సదస్సులో రాష్ట్రం తరపున పలు సమస్యలు ప్రస్తావించారు. రాష్ట్రంలో ప్రత్యేక కమిషన్ ఏర్పాటు, రైల్వేలో రాయితీలు, వృద్ధులపై జరుగుతున్న దాడులు గురించి వివరించారు.

మదనపల్లె జిల్లా ఏర్పాటు ఎప్పుడు?

సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌ను ప్రశ్నించిన జిల్లా సాధనసమితి



రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్న నాయకులు

మదనపల్లె రూరల్ : అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లో మదనపల్లె జిల్లాను ఏర్పాటు చేసి, ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారాలోకేష్ ఇచ్చిన హామీ ఏమైందని జిల్లా సాధనసమితి కన్వీనర్ పీటీఎం శివప్రసాద్ ప్రశ్నించారు. ఆదివారం స్థానిక జీఆర్‌టీ హైస్కూల్‌లో మలిదశ మదనపల్లె జిల్లా ఉద్యమ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీఎం శివప్రసాద్, కాంగ్రెస్‌పార్టీ రెడ్డిసాహెబ్, సీపీఐ తోపు కృష్ణప్ప, బహుజన సేన శ్రీచందు తదితరులు మాట్లాడుతూ మదనపల్లె జిల్లా సాధన కోసం తొలివిడతలో 633 రోజులు సాగిన ఉద్యమంలో భాగస్వాములైన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తిరిగి వారందరినీ మలిదశ ఉద్యమంలోకి ఆహ్వానిస్తున్నామని ప్రకటించారు. అసెంబ్లీ వేదికగా మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా మూడుసార్లు మదనపల్లె జిల్లా కోసం డిమాండ్ చేసినా చంద్రబాబు, లోకేష్ ఏ మాత్రం స్పందించలేదన్నారు. మలిదశ ఉద్యమంలో భాగంగా అక్టోబర్ 5న పీలేరులో వీసీకే పార్టీ, భారతీయ అంబేడ్కర్ సేన ఆధ్వర్యంలో, మదనపల్లెలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో, బి.కొత్తకోటలో సీపీఐ ఆధ్వర్యంలో, బీఎస్పీ, బహుజన సేన ఆధ్వర్యంలో పుంగనూరులో మలిదశ ఉద్యమ సన్నాహక సమావేశాలు నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. సమావేశంలో బీఎస్పీ పుంగనూరు నియోజకవర్గ నాయకులు అడ్వకేట్ శ్రీనివాస్, తంబళ్లపల్లె కేవీ రమణ, మనోహర్‌రెడ్డి, పీలేరు నాగరాజు, మదనపల్లె సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గొల్లపూడి తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి జగన్మోహన్, చరణ్, పీర్‌బాషా, గంగాధర్, తలారికృష్ణ, జి.వి.రమణ, రెడ్డెప్ప, తెట్టు శ్రీనివాసులు, డేగానిరమణ, మోహన పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్

సమన్వయకర్త నిసార్ అహ్మద్



డిజిటల్ బుక్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నిసార్ అహ్మద్, నాయకులు

మదనపల్లె : వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు, అన్యాయాలకు గురైన శ్రేణులకు డిజిటల్ బుక్ అండగా నిలుస్తుందని ఆ పార్టీ మదనపల్లె సమన్వయకర్త నిసార్ అహ్మద్ అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు జి.షమీంఅస్లాం, మున్సిపల్ చైర్‌పర్సన్ వరపన మనూజలతో కలిసి డిజిటల్ బుక్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులపై అక్రమకేసులు బనాయించి వేధిస్తోందన్నారు. ప్రభుత్వ దౌర్జన్యాలకు, వేధింపులకు గురైన కార్యకర్తలకు డిజిటల్ బుక్ ద్వారా ప్రతి విషయాన్ని తెలియజేయవచ్చని పేర్కొన్నారు. మంత్రి లోకేష్ రెడ్‌బుక్ పేరుతో పేర్లు రాసుకుంటే డిజిటల్ బుక్‌లో వైఎస్సార్‌సీపీలోని అందరికి అవకాశం కల్పించిందన్నారు. కూటమి ప్రభుత్వ దౌర్జన్యాలకు ఎవరూ భయపడవద్దని చెప్పారు. షమీం అస్లాం, మనూజ మాట్లాడుతూ ప్రభుత్వం పాలనపై దృష్టి పెట్టకుండా వైఎస్సార్‌సీపీ నేతలను అక్రమ కేసుల్లో అరెస్ట్ చేసి ఎలా వేధించాలని చూస్తోందన్నారు. ఇప్పటికే ప్రజల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లె ఈశ్వర్‌నాయక్, మహేష్, ఇర్ఫాన్, చరణ్, రమేష్, మునిశేఖర్, వినుతాబాయి, అపర్ణ, శారదరెడ్డి, మల్లికార్జున, నూర్‌మోదిన్, నవాజ్, మల్లిక, శ్యామల, తాజ్‌బాషా, షాన్‌వాజ్, యూనస్ పాల్గొన్నారు.

‘సాక్షాత్కారం’తో సామాజిక చైతన్యం



రామచంద్రమూర్తిని సన్మానిస్తున్న రచయితలు

మదనపల్లె సిటీ : ప్రముఖ రచయిత జొన్నవిత్తుల రచించిన ‘సాక్షాత్కారం’ ప్రతి ఒక్కరూ చదివి సామాజిక చైతన్యం పొందాలని ప్రముఖ నవలా రచయిత టీఎస్ఏ క్రిష్ణమూర్తి అన్నారు. ఆదివారం స్థానిక బీటీ కాలేజీలో ప్రజా చైతన్య స్రవంతి ఆధ్వర్యంలో రచయిత జొన్నవిత్తుల రామచంద్రమూర్తి రచించిన ‘సాక్షాత్కారం’ పుస్తకావిష్కరణ చేశారు. రచయిత, అధ్యాపకులు డేరంగుల శ్రీనివాసులు పుస్తక సమీక్ష చేశారు. జొన్నవిత్తుల సాక్షాత్కారం నవల నేటి టెలివిజన్ కార్యక్రమాల వల్ల సమాజంలో సంభవిస్తున్న అనర్థాలపై కాగడా పట్టిందన్నారు. రచయిత జొన్నవిత్తుల మాట్లాడుతూ సమాజాన్ని శాస్త్రీయత వైపు, మానత్వం వైపు నడిపించడం కోసమే రచన చేశానన్నారు. అనంతరం పద్మశ్రీ గుర్రం జాషువా జయంతి నిర్వహించారు. రచయితను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రజాచైతన్యస్రవంతి అధ్యక్షులు గొల్లపూడి తిరుపతిరావు, అధ్యాపకులు కరణం శ్రీనివాసరెడ్డి, మోహన్‌వల్లి, రిటైర్డు ఎంఈఓ రెడ్డప్ప, చంద్రశేఖర్, రచయితు వాసా కృష్ణమూర్తి,శ్రీనివాసులునాయుడు వెంకటేశ్వర పాల్గొన్నారు.

మానవత సేవలు విస్తృతం చేస్తాం



పీలేరు: సమావేశంలో మానవతా సంస్థ సభ్యులు



కలకడ: ప్రతిజ్ఞ చేస్తున్న మానవత స్వచ్ఛంద సంస్థ సభ్యులు

పీలేరు : మానవత సంస్థ సేవలు విస్తృతం చేస్తామని ఆ సంస్థ చైర్మన్ వి. రామచంద్ర, కో చైర్మన్ కృష్ణమూర్తి అన్నారు. ఆదివారం మానవత సంస్థ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఏలో స్థిరపడ్డ ఎం. శ్రీకాంత్‌రెడ్డి తన తండ్రి ఎం. పుల్లారెడ్డి జ్ఞాపకార్థం రూ. 75 వేలు విలువైన ఫ్రీజర్ బాక్స్ మానవతా సంస్థకు వితరణ చేసినట్లు తెలిపారు. దాతల సహకారంతో బల్లలు వితరణ చేయడం జరిగిందని, వచ్చే నెలలో మరిన్ని బల్లలు అవసరమైన చోట ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి బీవీ సురేష్, సభ్యులు జీవీ రమణ, ఎం. నాగరాజు, అక్రమ్‌బాషా, గఫార్‌సాహెబ్, ఖలీల్‌సాహెబ్, ఫ్యారూఖాన్, రాజేంద్ర, అశోక్, ఆంజనేయనాయుడు, సుధాకర్‌బాబు, వెంకటరమణ, కృష్ణ, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత సమాజ నిర్మాణమే మానవత ధ్యేయం

కలకడ : ఉన్నత సమాజ నిర్మాణమే మానవత స్వచ్ఛంద సంస్థ ధ్యేయమని సంస్థ గౌరవ అధ్యక్షుడు కె.లక్ష్మిరెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ ధర్మకర్త యల్లప్ప అన్నారు. ఆదివారం కలకడ మానవత సంస్థ కార్యాలయంలో ఆ సంస్థ జిల్లా కమిటీ సభ్యులు గంగాద్రినాయుడు, శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో కె.లక్ష్మిరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించాలి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి సహాయ సహకారాలతో అందిస్తూ ప్రజల ముందుకు చేరడమే తమ సంస్థ లక్ష్యమన్నారు. అంతేకాకుండా మానవత స్వచ్ఛంద సంస్థ సభ్యులు పేద ప్రజలకు, ఆపదలో ఉన్నవారికి తోచిన సాయం చేయాలని సూచించారు. అనంతరం ఆ సంస్థ సభ్యులు ప్రజా సేవే తమ లక్ష్యమని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఖాజాపీర్, లక్ష్మన్న, భానుప్రకాష్‌నాయుడు, యల్లప్ప, కె.లక్ష్మిరెడ్డి, గంగాద్రినాయుడు, శ్రీనివాసులురెడ్డి, వెంకటసుబ్బయ్య, వైవీరమణ, సుధాకర పాల్గొన్నారు.

• అ‘పూర్వ’ కలయిక



సీటీఎం జెడ్పీ హైస్కూల్ 2003-04 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు

మదనపల్లె సిటీ : మదనపల్లె మండలం సీటీఎం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమావేశం జరిగింది. 2003–04 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు 21 ఏళ్ల తరువాత కలుసుకున్నారు. మిత్రులందరూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. పాఠశాలలో చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన అప్పటి ఉపాధ్యాయులను సన్మానించారు. మిత్రులందరూ తమ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో క్రీడాకారులను జెర్సీలను అందజేశారు. టీచర్లు రుషికేశవ్, సురేంద్రబాబు, కృపానంద, కృష్ణమూర్తి, రమణప్ప, విష్ణువర్ధన్, పద్మజా, రవీంద్ర, భద్రయ్యను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు హరిప్రసాద్, మల్లికార్జున, లోకేష్, అంజనేయనాయక్, సుధాకర్, చంద్రకళ, వెంకటలక్ష్మి, నాగలక్ష్మి, పద్మజ, మహేశ్వరి, మంజుల, మంజుభార్గవి తదితరులు పాల్గొన్నారు.

• వినీలాకాశంలో కనువిందు

మబ్బులు కమ్మిన ఆకాశంలో ఇంద్రధనుస్సు కనువిందు చేసింది. ఆదివారం సాయంత్రం ఆకాశం ఒక్కసారిగా మేఘావృతమై ఒకవైపు ఎండ మండిస్తుండగా మరోవైపు చినుకులు కురుస్తుండగా రంగు రంగుల ఇంద్రధనుస్సు ఆకాశంలో దర్శనమివ్వడం... చూపరులను కట్టిపడేసింది. గుర్రంకొండ మండలంలోని చిట్టిబోయనపల్లె, సంగసముద్రం, మదనపల్లె బసినికొండ ప్రాంతంలో పచ్చని చెట్లపై ఆకాశంలో ఇంద్రధనుస్సు కనువిందు చేసింది. తన సొగసు చూడ తరమా అన్నట్టు సుమారు 10 నిమిషాల పాటు చూపరులను అలరించి ఆకట్టుకుంది. ప్రకృతి సౌందర్యాన్ని చూసి పలువురు ముగ్ధులయ్యారు. ఇంద్రధనుస్సు అందాలను తమ సెల్ఫీల్లో బంధించారు.

గుర్రంకొండ, మదనపల్లె రూరల్



గుర్రంకొండలో వెల్లివిరిసిన ఇంద్రధనుస్సు



చిట్టిబోయనపల్లె వద్ద ఇంద్రధనుస్సు



బసినికొండలో..